# నాగారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సుదర్శన్ రెడ్డి మృతికి ఘన నివాళి..



**ఉప్పల్ జోనల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ జోనల్ ఘాట్కేసర్ సర్కిల్ నాగారం డివిజన్ బి అర్ ఎస్ పార్టీ నాయకులు తెలంగాణ ఉద్యమకారుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి తెలంగాణ సమాజానికి తీరని లోటు అన్నారు.ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ... అశ్రు నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రోగాలకు దగ్గరలో రాంపల్లి డబుల్ బెడ్ రూం కాలనీ..

**తొమ్మిది నెలలుగా రాంపల్లి డబుల్ బెడ్ కాలనీ లో మోరాయించినా ఎస్టిపిసి..**
**రాంపల్లి డబుల్ బెడ్రూమ్ కాలనీ లో దృష్టి సారించాలని వినతి...**



**ఉప్పల్ జోనల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ఉప్పల్ జోనల్ ఘాట్కేసర్ సర్కిల్ లోని రాంపల్లి డబుల్ బెడ్రూమ్ కాలనీలో నివసిస్తున్న 6,240 కుటుంబాలు గత తొమ్మిది నెలలుగా ఎస్‌టీపీ (స్వీగ్ ట్రీట్ మెంట్ ప్లాంట్) పనిచేయక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రాంపల్లి డబుల్ బెడ్ రూం సోషల్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆందోళన వ్యక్తం చేసింది.గతంలో నాగారం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న సమయంలో ఎస్‌టీపీ నిర్వహణ బాధ్యతలు అప్పటి కమిషనర్‌కు అప్పగించబడినప్పటికీ, అనంతరం కాలనీ జి హెచ్ ఎం సి పరిధిలోకి వచ్చిన తర్వాత ఎస్‌టీపీ నిర్వహణను సంబంధిత అధికారులు నిర్లక్ష్యం చేశారని ఫౌండేషన్ పేర్కొంది.ఎస్‌టీపీ పనిచేయకపోవడం వల్ల మురుగునీరు నిల్వ ఉండి దుర్వాసన వెదజల్లడంతో పాటు దోమలు, క్రిమికీటకాలు పెరిగి ప్రజారోగ్యానికి తీవ్ర ముప్పు ఏర్పడింది. ముఖ్యంగా బ్లాక్ నంబర్లు 21, 25, 34 మరియు 36 పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు అత్యంత ఇబ్బందులు పడుతున్నారు. చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు అనారోగ్య సమస్యలను ఎదుర్కొనే ప్రమాదం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో సంబంధిత జిహెచ్ఎంసి హౌసింగ్ మరియు ఇతర శాఖల అధికారులు తక్షణమే స్పందించి ఎస్‌టీపీ మరమ్మతు పనులను అత్యవసరంగా పూర్తి చేసి, పూర్తిస్థాయిలో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని ( అర్ఆర్ఆర్టిఆర్వి)సోషల్ వెల్ఫేర్ ఫౌండేషన్ డిమాండ్ చేస్తోంది.అలాగే ఈ సమస్యను ప్రజల తరపున ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన పరిష్కారం లభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వినతి పత్రం వెంకట్ డైరెక్టర్, అర్ఆర్ఆర్టిఆర్వి సోషల్ వెల్ఫేర్ ఫౌండేషన్ రాంపల్లి డబుల్ బెడ్రూమ్ కాలనీ అందించారు.

# రాంపల్లి బోనాల పండుగ సందర్భంగా భూమయ్య యాదవ్ అద్వర్యం లో రోడ్లకు మరమ్మతులు.



**ఉప్పల్ జోనల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ జోనల్ ఘాట్కేసర్ సర్కిల్ రాంపల్లి బోనాల పండుగ సందర్బంగా రహదారులలో గుంతలకు మరమ్మతులు చేయేంచడం జరిగింది. దీనికి రోడ్డు కాంట్రాక్టు, సూపర్వైజర్ హరీష్ సమన్వయం తో నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూమయ్య యాదవ్ అద్వర్యం లో మరమత్తులు జరిగాయని తెలిపారు.

# అనుమానస్పద కదలిక వ్యక్తులపై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి...

**కాలనీ వాసులతో కుషాయిగూడ ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డి..**




**ఉప్పల్ జోనల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ జోనల్ కాప్రా సర్కిల్ కుషాయిగూడ పోలీస్ అధికారులు ఆధ్వర్యంలో మీ సురక్ష పై కాలనీ వాసులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
కాలనీలో అనుమానాస్పద కదలిక వ్యక్తులపై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ప్రజల రక్షణే మా బాధ్యతగా విదులు నిర్వర్తిస్తున్నామని కుషాయిగూడ ఇన్స్పెక్టర్ లెంకల భాస్కర్ రెడ్డి అన్నారు. కుషాయిగూడ డివిజన్ పరిధిలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కాలనీ లో గురువారం రాత్రి మీ సురక్ష కార్యక్రమం లో భాగంగా సైబర్ నేరాల నివారణ, మహిళలు అనుమానస్పద వ్యక్తుల పై జాగ్రత్త లు తదితర అంశాలపై శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కాలనీ అధ్యక్షులు జె సుధాకర్ అధ్యక్షతన కాలనీలో అవగాహన కార్యక్రమం నునిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదులు గా కుషాయిగూడ ఇన్స్పెక్టర్ లెంకల భాస్కర్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ సతీష్, లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ లెంకల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఇండ్లలో పని చేసే పనిమనుషులు, ఇండ్లలో ఉండే రెంటర్స్ ల పూర్తి సమాచారం ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్, తీసుకొని జాగ్రత్త వహించాలని, ఇటీవల కాలంలో పనిమనిషి రూపంలో ఇళ్లల్లోకి ప్రవేశించి చోరీలు మోసాల సంఘటనలు పెరుగుతున్నాయన్నారు. సైబర్ నేరాలు, ఇండ్లల్లో చోరీలు, మోసాలు లాంటి వాటిపై అప్రమత్తం గా ఉంటూ కాలనీలోని ప్రజలు పోలీసులతో సమన్వయం పెంచుకొని, ఎప్పటికప్పుడు సమాచారాలు అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, సీనియర్ జర్నలిస్ట్ జనసేవ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు దామరపల్లి నర్సింహారెడ్డి కాలనీ లోని మహిళలు, సభ్యులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు బకాయి బీజేపీ లడాయి..ఫీజు బకాయిలపై బీజేపీ సమరభేరి లో తడురీ శ్రీనివాస్..

**ఉప్పల్ జోనల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ జోనల్ కాప్రా సర్కిల్ ఈ సి ఐ ఎల్ లో వివిధ కాలేజీ లలో బీజేపీ అధికార ప్రతినిధి తడురీ శ్రీనివాస్ పర్యటించి పలు విషయాలపై విద్యార్థుల తో చర్చించారు. విద్యారంగాన్ని గాలికి వదిలేసి విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం, విద్యాశాఖ మంత్రి మరియు సీఎం రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎం బి సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ డిమాండ్ రాష్ట్రవ్యాప్త బీజేపీ మరియు బి జె వై ఎం పిలుపు మేరకు, "ఫీజు బకాయి – బీజేపీ లడాయి" కార్యక్రమంలో భాగంగా ఉప్పల్ నియోజకవర్గం, ఈ సి ఐ ఎల్ ప్రాంతంలోని పలు కాలేజీలలో విద్యార్థులను కలుస్తూ భారీ అవగాహన మరియు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి, ఎం బి సి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా ఈ సి ఐ ఎల్ ప్రాంతంలోని కాలేజీలలో విద్యార్థులతో మమేకమై, రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలపై వారిని చైతన్యవంతం చేయడం జరిగింది.ప్రధానంగా లేవనెత్తిన ముఖ్యాంశాలు: లి భారీగా పెరిగిన ఫీజు బకాయిలు: రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ. 15,000 కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్ మరియు మెస్ ఛార్జీల బకాయిలను విడుదల చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. సరైన సమయానికి స్కాలర్‌షిప్‌లు అందక లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారింది. లి వసతి గృహాల దుస్థితి: ప్రభుత్వ హాస్టళ్లలో కనీస వసతులు లేక విద్యార్థులు నానాపాట్లు పడుతున్నారు. కలుషిత ఆహారం తిని అనారోగ్యం పాలవుతుండటం, మరుగుదొడ్లు లేకపోవడం, చివరికి హాస్టళ్లలోనే పాము కాటుకు గురై విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణం. లి ఇంజనీరింగ్ విద్యార్థులపై ముఖ్యమంత్రి అనుచిత వ్యాఖ్యలు: స్వయంగా ముఖ్యమంత్రి గారే రంగంలోకి దిగి ఇంజనీరింగ్ విద్యార్థుల చదువులు బాగాలేవని, వారు "ఇన్ ఎఫీషియంట్" అంటూ మాట్లాడటం విద్యార్థులను అవమానించడమే అవుతుంది. ఉపాధి కల్పనలో వైఫల్యం: యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది.ప్రధాన డిమాండ్:ఉద్యోగాలు, ఉపాధి కల్పించలేక, విద్యారంగాన్ని గాలికొదిలేసిన ఈ అసమర్థ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు విద్యాశాఖ మంత్రి వెంటనే.




# ఉద్యోగాల హామీలు గాలో... నిరుద్యోగ యువత జీవితాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెలగాటం


**ఖాళీల భర్తీ, ఉద్యోగ హక్కు కోసం యువత సంఘటితం కావా**
**కల్లూరు ధర్మేంద్ర, ఎఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**




**ఉప్పల్ జోనల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ జోనల్ కాప్రా సర్కిల్ నిరుద్యోగ యువత జీవితాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెలగాటమాడుతున్నాయని, దేశ వ్యాప్తంగా ఉన్న ఉద్యోగ ఖాళీల భర్తీ, ఉద్యోగ హక్కు కోసం యువత సంఘటితం కావాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర అన్నారు. ఎఐవైఎఫ్ డిండి మండల 15వ మహాసభ స్థానిక యెలకుర్తి జైపాల్ గార్డెన్స్ లో ఎఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఏనమల్ల నవీన్ అధ్యక్షతన జరిగింది. మహాసభల సూచికగా యువజన సంఘ జెండాను ఎఐవైఎఫ్ నల్గొండ జిల్లా కార్యదర్శి తీర్పారి వెంకటేశ్వర్లు ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర. మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగం రోజురోజుకూ పెరుగుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాశ్వత ఉద్యోగాల భర్తీపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు . ప్రభుత్వ శాఖల్లో భారీ సంఖ్యలో ఖాళీలు ఉన్నప్పటికీ నియామకాలు సకాలంలో పూర్తి కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణ, ఔట్‌సోర్సింగ్ విధానాల వల్ల శాశ్వత ఉద్యోగ అవకాశాలు తగ్గి యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు . ప్రభుత్వాలు ఉద్యోగ కల్పనను హక్కుగా కాకుండా ఎన్నికల హామీలకే పరిమితం చేస్తున్నాయని విమర్శించారు దిండి మండలంలో యువత ప్రధానంగా నిరుద్యోగం, స్థానిక పరిశ్రమల కొరత, వలసలు, నైపుణ్య శిక్షణా కేంద్రాల లేమి, ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌక వసతుల కొరత వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు . స్థానిక ఉపాధి అవకాశాలు పెంచే పరిశ్రమలు ఏర్పాటు చేయడం, ప్రభుత్వ ఖాళీలను వెంటనే భర్తీ చేయడం, స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలు, యువజన సదుపాయాలు ఏర్పాటు చేయడం ద్వారా ఈ సమస్యలకు పరిష్కారం చూపాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎఐవైఎఫ్ నల్గొండ జిల్లా కార్యదర్శి తీర్పారి వెంకటేశ్వర్లు. మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం యువత సంఘటితమై ఉద్యమించాల్సిన అవసరం ఉందని, అందుకే నేడు (ఏ ఐ వై ఎఫ్)దిండి మండల మహాసభ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు . అలాగే సెప్టెంబర్ 8, 9, 10 తేదీలలో యాదగిరిగుట్టలో జరిగే (నూకేష్ )తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభల్లో ఉపాధి, విద్య, వైద్యం, ప్రభుత్వ ఖాళీల భర్తీ, యువత హక్కులు తదితర అంశాలపై తీర్మానాలు చేసి భవిష్యత్ పోరాట కార్యాచరణను రూపొందిస్తామని అన్నారు . రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయడానికి యువత, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ మహాసభలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రేమ్ కుమార్, ఎఐవైఎఫ్ రాష్ట్ర నేత కాంప్ల కళ్యాణ్, ఎఐవైఎఫ్ మండల అధ్యక్షుడు, కార్యదర్శి ఎమినేటి నరేష్, ఆర్మప్ల నరేష్, సభ్యులు నాయక్ మధుకర్, వెంకటేష్, శివ, అనీల్, నాగార్జున, ఆంజనేయులు, గణేష్, మధుకర్, ఆదిల్ పాషా, అన్వేష్, బాలు, లోకేష్ లతో పాటు వివిధ గ్రామాల నుండి 100మంది యువజన కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆపరేషన్ ముస్కాన్‌లో 112 మంది బాలల రక్షణ

**బాల కార్మికులను పనిలో పెట్టుకున్న వారిపై 75 కేసులు.**
**నిర్మూలనకు అన్ని శాఖల సమన్వయం అవసరం.**
**అదనపు ఎస్పీ విక్రాంత్‌కుమార్ సింగ్.**




**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్,టౌన్ :-** ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లాలో నెల రోజుల వ్యవధిలో 112 మంది బాలలను రక్షించి, బాల కార్మికులను పనిలో పెట్టుకున్న యజమానులపై 75 కేసులు నమోదు చేసినట్లు అదనపు ఎస్పీ విక్రాంత్‌కుమార్ సింగ్ తెపారు.ఆపరేషన్ ముస్కాన్ ముగింపు సందర్భంగా శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని హోటళ్లు, ఇటుక బట్టీలు, నిర్మాణ ప్రాంతాలు, వ్యాపార సముదాయాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి బాల కార్మికులను గుర్తించి రక్షించినట్లు తెపారు. అనంతరం వారిని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సీడబ్ల్యూసీ) ఎదుట హాజరుపరిచి, కౌన్సెంగ్ అనంతరం తల్లదండ్రులకు లేదా సంరక్షణ కేంద్రాలకు అప్పగించినట్లు చెప్పారు.పిల్లల బాల్యం చదువుకే అంకితం కావాలని, బాల కార్మికులను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. ఇలాంటి వారిపై భవిష్యత్తులోనూ కఠిన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.పోలీసు శాఖతో పాటు కార్మిక, విద్య, మహిళా శిశు సంక్షేమ, వైద్య ఆరోగ్య, రెవెన్యూ శాఖల సమిష్టి కృషితో ఆపరేషన్ ముస్కాన్ విజయవంతంగా సాగిందన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ఇదే సమన్వయంతో నిరంతర చర్యలు కొనసాగిస్తామని తెపారు.ఈసమావేశంలో సీఐ రాజశేఖర్‌రెడ్డి, సీడబ్ల్యూసీ సభ్యుడు ఉప్పలయ్య, డాక్టర్ నవ్య, డీసీపీయూ ఇన్‌చార్జి నాగరాజు, ఏఎల్‌వోలు కమ్రుద్దీన్, తిరుపతి, సత్యేంద్ర ప్రసాద్, మిషన్ ఎన్జీవో ప్రతినిధులు, ఆపరేషన్ ముస్కాన్ బృందాల సభ్యులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పేరుతో మంత్రులు వ్యాపారం చేస్తున్నారు

## కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జె. రామకృష్ణ

**వాస్తవ తెలంగాణా డైలీ న్యూస్ కంటోన్మెంట్** /.ఇందిరమ్మ ఇండ్ల పథకం పేరుతో పేద ప్రజలతో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యాపారం చేస్తోందని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జె. రామకృష్ణ ఆరోపించారు. శుక్రవారం మహేంద్రహిల్స్‌లోని తన కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన రాష్ట్ర ప్రభుత్వ విధానాలు, టీమ్స్ ఆసుపత్రి, బోనాల ఉత్సవాలకు సంబంధించిన పలు అంశాలపై మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం సరైన అవగాహన లేకుండా అద్భుతమైన మాటలు చెబుతూ ప్రజలను మభ్యపెడుతోందని రామకృష్ణ విమర్శించారు. సర్వే నంబర్ 844/1 మల్కాజిగిరి పరిధిలో ఉండగా, అక్కడ కంటోన్మెంట్‌లో 400 ఇళ్ల నిర్మాణం ఎలా చేపడతారో ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సర్వే నంబర్ 74కు సంబంధించి కోర్టు వివాదాలు ఉన్నాయని, ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే హైకోర్టులో కేసు ఓడిపోయిందని పేర్కొన్నారు. అలాంటి పరిస్థితుల్లో అక్కడ ఇళ్ల నిర్మాణాలు ఎలా చేపడతారో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిప్రజలకు స్పష్టత ఇవ్వాలని కోరారు. పేద ప్రజలతో ప్రభుత్వం వ్యాపారం చేస్తుందా ఇప్పటివరకు ఏ ప్రభుత్వం కూడా పేద ప్రజలతో వ్యాపారం చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఇందిరమ్మ ఇండ్ల పేరుతో పేదలపై ఆర్థిక భారం మోపుతోందని రామకృష్ణ ఆరోపించారు.ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ముందుగా రూ.10 వేల చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని, ఇల్లు మంజూరైన తర్వాత రూ.6 లక్షలు చెల్లించాన్న పరిస్థితి ఉందని.ఆయన అన్నారు. 400 చదరపు అడుగుల నిర్మాణం, బహుళ అంతస్తుల నిర్మాణ విధానంపై ప్రభుత్వం పూర్తి వివరాలు ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు.ఇల్లు ఆమోదం వస్తె ఆరు లక్షలు ఇవ్వాల్సి ఉంటుందని పేద ప్రజలు ఆరు లక్షలు కడితే వారికి ఇచ్చే ఇల్లు సైజు 400 ఎస్ఫ్టి అందులో పది ఫ్లోర్ల నిర్మాణం చేస్తున్నారు. ఈ పది ఫ్లోర్లలో ఆరు లక్షలకు వచ్చే నెట్ ఏరియా కేవలం 4 లేదా



5 గజాలు వస్తుందని అంటే గజానికి లక్షా 50 వేలు పేద ప్రజలు కట్టాన పరిస్థితి వస్తుందని అన్నారు."ప్రభుత్వం పేద ప్రజలతో వ్యాపారం చేస్తోందా? భూములు అమ్ముతోందా? లేక సంక్షేమ పథకం అమలు చేస్తోందా అనే విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు స్పష్టం చేయాలని రామకృష్ణ డిమాండ్ చేశారు. టీమ్స్ ఆసుపత్రికి కేంద్ర ప్రభుత్వ అనుమతులు కీలకం టీమ్స్ ఆసుపత్రి నిర్మాణం విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తామంటే తామే గొప్ప అన్నట్లుగా ప్రచారం చేసుకుంటున్నాయని రామకృష్ణ విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం టీమ్స్ ఆసుపత్రి నిర్మాణానికి అనుమతులు ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. తాను కంటోన్మెంట్ బోర్డు ఉపాధ్యక్షుడిగా ఉన్న సమయంలో టీమ్స్ ఆసుపత్రి మురుగునీటి వ్యవస్థకు సంబంధించి కంటోన్మెంట్ ప్రాంతంలో సీవరేజ్ ఔట్‌లెట్‌ను అభివృద్ధి చేసి, దానిని జీహెచ్ఎంసీ ఔట్‌లెట్‌కు అనుసంధానం చేయాలనే షరతుతో అనుమతులు ఇచ్చినట్లు రామకృష్ణ గుర్తు చేశారు. కంటోన్మెంట్ ప్రజలకు ఎలాంటి నష్టం కలగకుండా అన్ని రాజకీయ పార్టీలు కసి సీవరేజ్ ఔట్‌లెట్ పనులను పూర్తి చేయాలని ఆయన కోరారు. సీవరేజ్ వ్యవస్థ పూర్తయిన తర్వాతే ఆసుపత్రిని ప్రారంభించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. బోనాల నిధుల్లో కంటోన్మెంట్‌కు అన్యాయం

బోనాల పండుగ సందర్భంగా కంటోన్మెంట్ ప్రాంతంలోని ఆలయాలకు ప్రభుత్వం తక్కువ నిధులు కేటాయిస్తూ వివక్ష చూపుతోందని రామకృష్ణ ఆరోపించారు. సికింద్రాబాద్, సనత్‌నగర్ నియోజకవర్గాల్లోని ఆలయాలకు ఒక విధంగా, కంటోన్మెంట్ ప్రాంతంలోని ఆలయాలకు మరో విధంగా నిధులు కేటాయించడం సరికాదనిఅన్నారు. కంటోన్మెంట్‌లోని ఆలయాలకు రూ.15 వేల నుంచి రూ.30 వేల వరకు మాత్రమే కేటాయిస్తుండగా, ఇతర ప్రాంతాల్లోని ఆలయాలకు కనీసం లక్ష రూపాయలు ఇస్తున్నారని పేర్కొన్నారు. కంటోన్మెంట్ ప్రాంతంపై వివక్ష ఎందుకు చూపుతున్నారో ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్‌సమాధానం చెప్పాలని రామకృష్ణ డిమాండ్ చేశారు.

# ప్రతి హోటల్ రోడ్డు భద్రతా కేంద్రంగా మారా

## గోల్డెన్ అవర్‌లో స్పందిస్తే ప్రాణాలు కాపాడొచ్చు మెదక్ ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు

**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్,టౌన్ :-** జాతీయ రహదారుల వెంట ఉన్న హోటళ్లు, ధాబాలు, రెస్టారెంట్లు రోడ్డు భద్రతలో భాగస్వాములు కావాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం హైవే వెంబడి ఉన్న హోటళ్ల యాజమానులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే గోల్డెన్ అవర్‌లో బాధితులను ఆసుపత్రికి తరస్తే ప్రాణాలను కాపాడే అవకాశాలు మెరుగ్గా ఉంటాయని తెపారు. ప్రమాదం జరిగిన వెంటనే 100, 112 లేదా 108కు సమాచారం అందించి క్షతగాత్రులను సమీప ఆసుపత్రికి తరంచేలా హోటళ్ల యాజమాన్యం చొరవ చూపాలని సూచించారు. హోటల్ సిబ్బందికి ప్రథమ చికిత్స (ఫస్ట్ ఎయిడ్), సీపీఆర్‌పై శిక్షణ ఇవ్వాలని కోరారు.జిల్లాలో 255 కిలోమీటర్ల మేర ఏడు జాతీయ రహదారులు ఉండటంతో భారీ సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయని ఎస్పీ తెపారు. కొందరు భారీ వాహనాల డ్రైవర్లు 8 నుంచి 10 గంటల పాటు విశ్రాంతి లేకుండా ప్రయాణించడం వల్ల అలసటకు గురై ప్రమాదాలకు కారణమవుతున్నారని చెప్పారు. అలసిపోయిన డ్రైవర్లను గుర్తించి కొంతసేపు విశ్రాంతి తీసుకునేలా ప్రోత్సహించాలని, పూర్తిగా అప్రమత్తమైన తర్వాతే




ప్రయాణం కొనసాగించేలా చూడాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం రాహత్ పథకం కింద రూ.1.5 లక్షల వరకు నగదు రహిత వైద్య చికిత్స అందుబాటులో ఉందని తెపారు. అలాగే గోల్డెన్ అవర్‌లో ప్రమాద బాధితులను ఆసుపత్రికి చేర్చి ప్రాణాలు కాపాడిన వారికి రాహ్‌వీర్ పథకం కింద రూ.25 వేల నగదు ప్రోత్సాహకం అందజేస్తారని వివరించారు. ప్రమాద బాధితులకు సహాయం చేసిన వారికి గుడ్ సమారిటన్ మార్గదర్శకాల ప్రకారం చట్టపరమైన రక్షణ ఉంటుందని స్పష్టం చేశారు.హైవే వెంబడి ఉన్న ప్రతి హోటల్‌లో వాహనాల పార్కింగ్‌కు తగిన స్థలం కల్పించాలని, జాతీయ రహదారులపై వాహనాలు నిపివేయకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి హోటల్‌లో కనీసం నాలుగు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతరం పనిచేసేలా చూడాలని ఆదేశించారు. మహిళల భద్రత, మాదకద్రవ్యాల నియంత్రణ, అనుమానాస్పద వ్యక్తుల కదకలపై అప్రమత్తంగా ఉండి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఎక్సైజ్ సూపరింటెండెంట్, డీఎస్పీలు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, ఏఎంవీఐ, సీఐలు, జిల్లాలోని హైవే హోటళ్లు, ధాబాలు, రెస్టారెంట్ల యాజమానులు తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘం బోనాల మహోత్సవంలో పాల్గొన్న సంగారెడ్డి ఎమ్మెల్యే కంటెస్టెడ్ అభ్యర్థి పుమామిడి రాజు ఉత్సాహంగా బోనాల కార్యక్రమంలో పాల్గొన్న కాపు యువకులు

**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట జూలై 31: సదాశివపేట పట్టణంలోని మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో తొసారిగా నిర్వహించిన బోనాల మహోత్సవం అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పోతురాజుల ఆట పాటలు, విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి. ప్రతి ఇంటినుండి రెండు బోనాల చొప్పున 80 కుటుంబాలు అమ్మవారికి దాదాపుగా 100 కు పైచిలుకు బోనాలకు దుర్గమాతాకు సమర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డి ఎమ్మెల్యే కంటెస్టెడ్ అభ్యర్థి పుమామిడి రాజు హాజరై ప్రత్యేక బోనాల ఊరేగింపులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం నాయకులు పుమామిడి రాజును శాలువాతో ఘనంగా సన్మానించి ఆత్మీయ స్వాగతం పకారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఆషాఢ మాసంలో అమ్మవారికి బోనాలు సమర్పించడం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. మున్నూరు కాపు సంఘం సభ్యులందరూ ఐకమత్యంతో తొసారిగా బోనాల మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు.అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురిసి, రైతులకు పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని దుర్గామాతను ప్రార్థించినట్లు తెపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు సిద్దాపురం సత్యనారాయణ, గంట శివన్న, ప్రధాన కార్యదర్శి వెంకట్, కాసాల రాము, చీలం సురేష్, సుభాష్, ఖర్చర్ల హరీష్, నరేష్, రాగం అనిల్, వేణు, చెప్యాలా అనిల్, అలుగోల సతీష్, గోపాల్, గంట శ్రీనివాస్, శేఖర్, వెంకట్ తో పాటు సంఘం నాయకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# 1950కు మెసేజ్ చేస్తే ఓటు వివరాలు

**ఆగస్టు 3తో ముగియనున్న ప్రత్యేక సవరణ ప్రక్రియ.**
**అవకాశాన్ని వినియోగించుకోవా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.**



**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్,టౌన్ :-**ఓటరు నమోదు వివరాలను తెలుసుకోవడం ఇప్పుడు మరింత సులభమైందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతిమా సింగ్ తెపారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ ఆగస్టు 3తో ముగియనున్న నేపథ్యంలో ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో కలెక్టర్ మాట్లాడుతూ.. ఓటర్లు తమ ఎన్నికల గుర్తింపు కార్డు (ఈపీఐసీ) నంబర్‌ను టైప్ చేసి 1950 నంబర్‌కు ఎస్ఎంఎస్ పంపడం ద్వారా ఓటు నమోదు వివరాలను మొబైల్ ఫోన్‌లో సందేశం రూపంలో పొందవచ్చని తెపారు.ప్రత్యేక సవరణ ప్రక్రియ ముగిసేందుకు మూడు రోజులు మాత్రమే మిగి ఉన్నందున ప్రతి ఓటరు తమ వివరాలను తప్పనిసరిగా పరిశీంచుకోవాలని సూచించారు. అవసరమైతే ఓటరు నమోదు, సవరణలు, ఇతర మార్పులను గడువులోగా పూర్తి చేసుకోవాలని కోరారు. ప్రజలు ఓటు హక్కు విలువను గుర్తించి, తమ ఓటు హక్కును తప్పనిసరిగా నిర్ధారించుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# జాతీయ బీసీ సంక్షేమ సంఘంఅధ్యక్షుడు రాజ్యసభ సభ్యులుశ ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు రాష్ట్ర కార్యవర్గం సమావేశం




**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లాలో బీసీసంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈరోజు విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ గురించి సంగారెడ్డి అడిషనల్ కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందిబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు ప్రభు గౌడ్ మరియు సంగారెడ్డి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పట్లోళ మ్లకార్జున్ పాటిల్ గారి ఆధ్వర్యంలో రాష్ట్ర మరియు జిల్లాబీసీ సంక్షేమ సంఘం సభ్యులు అడిషనల్ కలెక్టర్ శ్రీ ఆర్ పాండు గారిని కసి వినతి పత్రం ఇవ్వడం జరిగినది విద్యార్థులఫీజుల బకాయిల గురించి ప్రభు గౌడ్ మరియు మ్లకార్జున్ పాటిల్ మాట్లాడుతూ ప్రభుత్వం సుమారు 8 వేల కోట్ల రూపాయల మేరకు ఫ్లీజ్ బకాయిలు చెల్లించా ఉంది ఈ బకాయిల మూలంగా విద్యార్థులు చాలా మానసికంగా బాధపడుతున్నారు వారి సర్టిఫికెట్లు కళాశాలలుఇవ్వడం లేదు మరియు కొత్తవారికి అడ్మిషన్లు కూడా కష్టంగా అవుతుంది కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం తొందరలోనే ఫీజు రియంబర్స్మెంట్ చేయాలని కోరినారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పార్వతి కృష్ణ కార్యదర్శి ముత్యనీశేఖర్ జిల్లా కార్యనిర్వాక అధ్యక్షులు కవే ఆంజనేయులు ఉపాధ్యక్షులు కొత్తగొల్ల మల్లేష్ యాదవ్ శ్రీధర్ మహేంద్ర. అధికార ప్రతినిధి కుమ్మరి సాయిలు. కార్యదర్శి శ్రీనివాసు ప్రవీణ్ సభ్యులు రవీందర్ మెఫీ మహిళా కమిటీ కార్య నిర్వాహక అధ్యక్షురాలు మానస తదితరులు పాల్గొన్నారు

# మెదక్ జిల్లాలో ఆగస్టు 1 నుంచి పోలీస్ యాక్ట్ అమలు

**ధర్నాలు, రాస్తారోకోలు, ర్యాలీలకు ముందస్తు అనుమతి తప్పనిసరి.**
**శాంతిభద్రతలకు విఘాతం కగిస్తే కఠిన చర్యలు.**
**జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు.**




**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్,టౌన్ :-** మెదక్ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా ఆగస్టు 1 నుంచి 31వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్--1861లోని సెక్షన్లు 30, 30(ఎ) అమల్లో ఉంటాయని జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు, తెపారు.ఈ మేరకు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ.. పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, బహిరంగ సభలు, సమావేశాలు నిర్వహించడం నిషేధమని స్పష్టం చేశారు.ప్రజా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కగించే చట్టవ్యతిరేక చర్యలు, అశాంతి సృష్టించే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కగించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసు శాఖ చేపడుతున్న శాంతిభద్రత చర్యలకు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# గోవుని జాతీయ జంతువుగా ప్రకటించా



**సదాశివపేట వాస్తవ తెలంగాణ** సంగారెడ్డి జిల్లాలో గో సన్మాన ఆహ్వాన్ అభియాన్ ఆధ్వర్యములోఈరోజు సంగారెడ్డి లోజిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వటం జరిగింది స్వామీజీలఆదేశాల అనుసారం ఈయొక్కకార్యకరమం నిర్వహించిందన్నారు కార్యక్రమ హనుమాన్ మందిరం నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు ర్యాలీలో గోమాతను తీసుకొని కలెక్టర్ కార్యాలయం వరకు జరిగింది జిల్లా లోని సంతకాలు సేకరించిన 2 లక్షల కలెక్టర్లు కు పీడీఎఫ్ రూపములో ఇవ్వటం జరిగింది అంతరంఅక్కడ వచ్చిన కార్యకర్తలను ఉద్దేశించి అభియాన్ నాయకులు సుభాష్ చందర్ షెరీన్ సింగ్ సోహన్ లాల్ దహిమ కాన్సిలర్ జగన్ .దామోదర్ రెడ్డి మాట్లాడుతూ దేశం మొత్తం ఒకే రోజున కలెక్టర్ లకు వినతి పత్రాలు ఇస్తున్నారు దేశంలో గోసంతతిని కాపాడా గోమాత లేకుంటే దేశము లేదు 1 గోవుని జాతీయ జెంతుగా ప్రకటించా 2 రాష్ట్రంలో దేశంలో ప్రత్యేకమైన మంత్రిశాఖ ఉనడా 3 గోశాలకు ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవా 4 గో ఆధారిత వ్యవసాయం కోసం రైతులకు సహాయించా అన్నారు తెలంగాణ ప్రభుత్వం గో రక్షణ చట్టం ఉన్న అమలు చేయటం లో నిలక్ష్యం చేస్తుంది అన్నారు ద్వారకా రవి ప్రకాష్ జి రాఠోడ్ బద్రి మహరాజ్ పరమేష్ సునీల్ సాయి సంతోష్ గో భక్త కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య గారి పిలుపుమేరకు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలని



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లాలో ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 8500 స్కాలర్షిప్ ను వెంటనే విడుదల చేయా ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు తెలంగాణ విద్యార్థి రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయిబాష, ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు ప్రదీప్ గౌడ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వంశీ పటేల్ మహేష్ వినోద్ యాదవ్ నాని రోహిత్ పవన్ భరత్ మరియు విద్యార్థులు విద్యార్థి సంఘాల నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు

# యువశక్తే పార్టీకి బలం మావురం రాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెపిన కంఠరెడ్డి తిరుపతిరెడ్డి



**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్,టౌన్ :–** యువతే బీఆర్ఎస్ పార్టీకి వెన్నెముక అని, ప్రజా సేవలో ముందుంటేనే నాయకత్వానికి గుర్తింపు వస్తుందని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కంఠరెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. మెదక్ జిల్లా నిజాంపేట్ మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు మావురం రాజు జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కంఠరెడ్డి తిరుపతిరెడ్డి మావురం రాజుతో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెపారు. అనంతరం శాలువాతో సన్మానించి పార్టీ కోసం ఆయన చేస్తున్న సేవలను అభినందించారు. గ్రామస్థాయిలో పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారంలో మావురం రాజు చురుకుగా వ్యవహరిస్తున్నారని కొనియాడారు. యువశక్తితోనే సమాజంలో సానుకూల మార్పులు సాధ్యమవుతాయని పేర్కొన్న ఆయన.. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాల్లో ముందుండాలని యువతకు సూచించారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేసే వారికి భవిష్యత్తులో మంచి అవకాశాలు ఉంటాయని, మావురం రాజు పార్టీకి, ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేస్తే బీఆర్ఎస్ మరింత బలోపేతం అవుతుందని ఆయన అన్నారు. అనంతరం పలువురు నాయకులు, కార్యకర్తలు మావురం రాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ పీఏసీఎస్ చైర్మన్ పప్పుల బాపురెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కసిరెడ్డి మాణిక్యరెడ్డి, ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాలాగౌడ్, పాపన్నపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు కొత్తూరి శ్రీనివాస్, బీఆర్ఎస్వీ నియోజకవర్గ నాయకుడు గంజి నవీన్, రాజక్పల్ల సర్పంచ్ కనకరాజు, సాంగు స్వామి, రవిసెట్, మోహన్‌రెడ్డి, నరేందర్, పరిశరములు, మధవత్ రాజు, వార్డు సభ్యుడు పంపర నాగేష్, నాస్కల్ ఏలం యాదవ్, బన్నీ, సాయి పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# పురోహిత అర్చక రత్న బిరుదుతో ఏల రాము రామానుజాచార్యకు ఘన సత్కారం చింతల్ పురోహితునికి అరుదైన పురస్కారం



**కుత్బుల్లాపూర్ : వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని చింతల్ పురోహితునికి అరుదైన పురోహిత అర్చక రత్న బిరుదుతో ఏల రాము రామానుజాచార్యకు ఘన సత్కారం లభించింది. అఖిల భారత పద్మ బ్రాహ్మణ సంఘం 28వ వార్షికోత్సవ వేడుకలు ఇటీవల తమిళనాడు లోని శ్రీరంగంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగద్గిరి గుట్ట చింతల్ ద్వారకానగర్కు చెందిన ప్రముఖ పురోహితుడు ఏల. రాము రామానుజాచార్యకు ఆయన అందిస్తున్న విశిష్టమైన పౌరోహిత్య, ఆధ్యాత్మిక సేవలను గుర్తించి పురోహిత అర్చక రత్న బిరుదుతో సత్కరిం చి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా హాజరైన అఖిల భారత పద్మ బ్రాహ్మణ పురోహిత సంఘం జాతీయ అధ్యక్షులు గుర్రం బొజ్జయ్య శాస్త్రి, తెలంగాణ రాష్ట్ర అధ్య క్షులు రుద్ర పాండు శాస్త్రి, ప్రముఖ పండితులు సీత వంశీ భట్టాచా ర్యులు మాట్లాడుతూ రాము రామానుజాచార్యులు ఎన్నో సంవత్సరాలుగా పౌరోహిత్య రంగంలో విశేష సేవలు అందిస్తూ ధార్మిక విలువ లను సమాజంలో పెంపొందించేందుకు చేస్తున్న కృషి అభినందనీ యమని కొనియాడారు. ఈ అరుదైన గౌరవం లభించడం పట్ల కుటుంబ సభ్యులు, శిష్యులు, భక్తులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ రాము రామానుజాచార్యులకు అభినందనలు తెపారు.

# రాయినపల్ల ప్రాజెక్టు దెబ్బతినడానికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం

## కెనాల్ కూలడంతో చెరువు కట్టకు భారీ గండి. శాశ్వత మరమ్మతులు చేపట్టా. మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి.

**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్,టౌన్ :–** మెదక్ మండలం రాయినపల్ల ప్రాజెక్టు డిస్ట్రిబ్యూషన్ కెనాల్ కూపోవడంతో చెరువు కట్ట సగానికి పైగా దెబ్బతినడానికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్‌రెడ్డి ఆరోపించారు. గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కెనాల్ కూపోవడంతో ఏడు గ్రామాల ప్రజలు, రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెపారు. శుక్రవారం బీఆర్ఎస్ నాయకులతో కసి ఘటనాస్థని పరిశీంచి ప్రభుత్వ తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గత ఏడాది వరదల్లో దెబ్బతిన్న కాల్వలు, చెరువులు, రహదారులకు శాశ్వత మరమ్మతులు చేపట్టకుండా తాత్కాక పనులతో సరిపెట్టడం వల్లే డిస్ట్రిబ్యూషన్ కెనాల్ పూర్తిగా కూపోయిందని ఆరోపించారు. మూడు రోజుల వర్షాలకే కాల్వ కట్ట, చెరువు కట్ట దెబ్బతినడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. రైతుల ప్రాణాలు, పంటల భద్రత పట్ల ప్రభుత్వం ఏమాత్రం బాధ్యతగా వ్యవహరించడం లేదని విమర్శించారు. ప్రాజెక్టు డిస్ట్రిబ్యూషన్ కెనాల్ ద్వారా సుమారు 2,500 ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు ఏడు గ్రామాలకు ప్రత్యక్షంగా, మరో పది గ్రామాలకు పరోక్షంగా నీటి సరఫరా జరుగుతుందని తెపారు. ప్రస్తుతం కాల్వ దెబ్బతినడంతో రైతుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. రెండు నెలల క్రితమే రైతులతో కసి కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి మరమ్మతులు చేపట్టాలని కోరినా ప్రభుత్వం, ఇరిగేషన్ అధికారులు స్పందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం కెనాల్ పూర్తిగా కొట్టుకుపోవడంతో చెరువు కట్టకు తీవ్ర ముప్పు ఏర్పడిందని, కామారెడ్డి జిల్లా దంతేప్ల వైపు నుంచి వరద ప్రవాహం పెరిగితే పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ అధికారులు, స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి శాశ్వత మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఏడు గ్రామాల ప్రజలు, రైతులు, బీఆర్ఎస్ నాయకులతో కసి ట్రాక్టర్లు, జేసీబీల సహాయంతో స్వయంగా కట్ట పూడ్చే కార్యక్రమంతో పాటు ఆందోళన చేపడతామని హెచ్చరించారు.



ఈ కార్యక్రమంలో మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం. అంజ గౌడ్ మాజీ ఎంపీపీ కిష్టయ్య, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మ్లకార్జున్ గౌడ్, నాయకులు న్యాయవాది జీవన్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగ నరేందర్, రాయన్ పల్ల మాజీ సర్పంచ్ నాగులు, పార్టీ అధ్యక్షులు జంగం వీరస్వామి, మెదక్ మున్సిపల్ కౌన్సిలర్ మామిళ్ళ. ఆంజనేయులు నాయకులు బాలయ్య నర్సాగౌడ్ నర్సింలు, దుర్గయ్య, కిష్టయ్య సిద్ధిరాములు, శీను భాస్కర్, యాదగిరి శ్రీధర్, రైతులు తదితరులు ఉన్నారు.

# నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించా ప్రభుత్వ ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్,టౌన్ :–** నిరుపేదలకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. శుక్రవారం మెదక్ పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రోగుల వార్డులు, వంటగది, భోజనశాలను పరిశీంచారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. వైద్యుల హాజరు నమోదును కూడా పరిశీంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..రోగులకు మెరుగైన వసతులు కృంచడంతో పాటు ఆస్పత్రి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. నాణ్యమైన భోజనం అందించాలని, వైద్యులు అందరూ విధి సమయంలో అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో ప్రిన్సిపాల్ డాక్టర్ నితిన్ కాబ్రా, శాఖాధిపతి డాక్టర్ రవీంద్ర కుమార్, రేడియాలజిస్ట్ డాక్టర్ శారదాదేవి, ఆర్ఎంఓ శైలజ, శ్రీవిద్య, ప్రియాంక, నిర్మల, వంశీతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శిథిలావస్థలో ఉన్న గొల్లగూడెం ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన యంపిడిఓ, యంఈఓ విద్యార్థుల భద్రత కోసం తాత్కాలికంగా అంగన్వాడీ కేంద్రానికి తరలింపు

**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట జిల్లా కలెక్టర్ గారి ఆదేశానుసారం మండలం లో గొల్లగూడెం గ్రామంలోని శిథిలావస్థలో ఉన్న ప్రాథమిక పాఠశాలను శుక్రవారం మండల అభివృద్ధి అధికారి శ్ అంజలి దేవిమరియు మండల విద్యాధికారి ఎన్. శంకర్ సంయుక్తంగా సందర్శించి పరిశీలించారు పాఠశాల భవనం శిథిలావస్థలో ఉండి, విద్యార్థులకు ప్రమాదకరంగా ఉన్నందున వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు మండల అభివృద్ధి అధికారి అంజలీదేవి పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాను ప్రకాష్ గారికి, కొత్త భవనం మంజూరయ్యే వరకు తాత్కాలికంగా తరగతులను గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంనకు మార్చి అక్కడ బోధన కొనసాగించాలని ఆదేశాలు జారీ చేశారు ఈ కార్యక్రమంలోగ్రామ సర్పంచ్ సుజాత గ్రామపంచాయతీ కార్యదర్శి నర్సింలుమరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు పాఠశాలకు కొత్త భవనం మంజూరు కోసం వెంటనే ప్రతిపాదనలు పంపుతామని మండల విద్యాధికా ఎన్. శంకర్ తెలిపారువిద్యాబోధనకు ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు.



# సదాశివపేటలో ఘనంగా మున్నూరు కాపు సంఘం బోనాల ఊరేగింపు ప్రత్యేక పూజల్లో పాల్గొన్న చింత సాయినాథ్



**సదాశివపేట వాస్తవ తెలంగాణ** సంగారెడ్డి జిల్లాసదాశివపేట పట్టణంలో ఆషాఢ మాసం సందర్భంగా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బోనాల ఊరేగింపు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చ్లెంచుకున్నారు. ఊరేగింపులో పోతురాజుల విన్యాసాలు డప్పు చప్పుళ్లు, సాంప్రదాయ కళారూపాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా చింత సాయినాథ్ భక్తులతో కసి ఉత్సాహంగా చిందులు వేస్తూ బోనాల సంబరాల్లో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిచారు అమ్మవారి కృపతో రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ప్రార్థించారు ఈ కార్యక్రమంలో చీల మలన్న , నగేష్, రాజుపవన్ మున్నూరు కాపు సంఘం నాయకులు ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చేవెళ్ల పి ఎస్ లో, సి.ఐ, ఎస్.ఐ లను సన్మానించిన ...

## చేవెళ్ల నియోజకవర్గ బీసీ సంఘం అధ్యక్షుడు బండమీది వెంకటేష్



**శంకర్ పల్ల వాస్తవ తెలంగాణ న్యూస్;** చేవెళ్ల పోలీసు స్టేషన్ లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సి.ఐ నరేందర్ రెడ్డి, ఎస్ఐ కోటేశ్వర్ రావు లను శుక్రవారం శంకర్ పల్ల మండలం మోకిల గ్రామానికి చెందిన, చేవెళ్ల నియోజకవర్గ బీసీ సంఘం అధ్యక్షుడు బండమీది వెంకటేష్ యాదవ్ మర్యాదాపూర్వకంగా కసి పుష్ప గుచ్ఛం ఇచ్చి, శాలువతో సన్మానించారు. అనంతరం జ్ఞాపికను కూడా బహూకరించారు. ఈ సందర్భంగా బండమీది వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ మోకిల పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న వేళ ఎస్.ఐ కోటేశ్వర రావు మద్యపాన నిషేధం, మాదక ద్రవ్యాల, భద్రతా, రోడ్డు ప్రమాదాల మార్గ దర్శకత కోసం విధులు నిర్వర్తించిన సేవలు మరువలేనివి అని కొనియాడారు. ఇలాగే సేవలు చేస్తూ మున్ముందు ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794